


ఎఐ వెంకటరెడ్డిపై విచారణకు ఆదేశం

ప్రజాశక్తి-కాకినాడ

పంచాయతీరాజ్ శాఖలో పలువురు ఎస్‌సి, బిసి ఉద్యోగులపై తప్పుడు ఫిర్యాదులు చేయిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలపై డిఎల్‌పిఒ ఎఐ సిహెచ్.వెంకటరెడ్డిపై వచ్చిన ఫిర్యాదుపై డిఆర్‌ఒ జె.వెంకట్రావు విచారణకు ఆదేశించారు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కో ఆర్డినేటర్ పి.వెంగళ్ రావు ఆధ్వర్యంలో పలు దళిత గిరిజన సంఘాల నాయకులు ఈ విషయమై సోమవారం కలెక్టరేట్‌లో పిజిఆర్‌ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఎఐ సిహెచ్.వెంకటరెడ్డిపై గతంలోనూ అనేక అవినీతి ఆరోపణలు, నిధుల దుర్వినియోగంపై కేసులు నమోదయ్యాయని తెలిపారు. వెంకటరెడ్డి, అతని అనుచరులు బిళ్లకుర్తి రామేశ్వరరెడ్డి, వాసంశెట్టి శ్రీనివాస్‌పై శాఖాపరమైన విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ రణభేరికి నీరాజనం

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్)ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో పర్యటించే రణభేరి జాతాను సోమవారం తునిలో సీనియర్ నాయకులు జి.సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన జాతాలకు ఉపాధ్యాయులు నీరాజనం పలికారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

తుని యుటిఎఫ్ రణభేరి బైక్ జాతాను తునిలో ఎంఎల్‌సి గోపి మూర్తి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు రద్దు చేయాలని, పిఆర్‌సి కమిషన్ నియమించి ఐఆర్ వెంటనే ఇవ్వాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అరుణ, నాయకులు నాయకులు జి.సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ అన్నవరం, కత్తిపూడి, గొల్లప్రోలు, పిఠాపురం మీదుగా జాతా కాకినాడ యుటిఎఫ్ హోమ్‌కు చేరింది. ఈ సందర్భంగా తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి బొర్రా గోపి మూర్తి మాట్లాడారు. గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పట్టించుకోక పోవడం వల్లనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాదిన్నర కావస్తున్నా ఉపాధ్యాయుల ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదన్నారు. సుమారు రూ.20 వేల కోట్ల ఉపాధ్యాయ, ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. ఈ యాత్రలో ఉపాధ్యాయులు తెలిపిన సమస్యలు డాక్యుమెంట్ రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామన్నారు. శాసనమండలి సమావేశాల్లో ప్రస్తావిస్తానని తెలిపారు. ఎస్‌టియుఎఫ్ జాతీయ కార్యదర్శి కె.అరుణ కుమారి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి విముక్తి కలిగించాలని, స్వేచ్ఛగా, ప్రశాంతంగా విద్యార్థులకు పాఠాలు చెప్పుకునే అవకాశం కల్పించాలని కోరుతున్నామన్నారు. రకరకాల దేల పేర్లతో నిర్వహించే కార్యక్రమాల వల్ల పాఠశాలల్లో బోధన సమయం తగ్గిపోతోందన్నారు. డిఎలు విడుదల చేయాలని, డిఎ బకాయిలు చెల్లించాలని, 12వ పిఆర్‌సి కమిషన్‌ను వెంటనే నియమించాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 19వ తేదీ వరకు రణభేరి జాతాలు నిర్వహిస్తామని, ప్రభుత్వం స్పందించకపోతే సెప్టెంబర్ 25న విజయవాడలో భారీ బహిరంగసభ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ యాత్రలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు అరుణ, కె.శ్రీదేవి, బి.సుభాషిణి, తోటకూర రవి చక్రవర్తి, కాకినాడ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్.సూరిబాబు, ప్రధాన కార్యదర్శి కెవివి.నగేష్, యుటిఎఫ్ జిల్లా నాయకులు టి.సీతారామయ్య, పివివి.సత్యనారాయణ, ఎన్.గోవిందరాజులు, వివి.రమణ, ఎ.సీతారామరాజు, బి.నాగమణి, పివిఎస్ గణేష్, ఎస్.వీరబాబు, కె.పెద్దిరాజు, పి.రాజబాబు, సిహెచ్.వెంకట రమణ, కె.దుర్గాదేవి, ఎ.సోని, రవి శ్రీనివాస్, వరహాల బాబు పాల్గొన్నారు.



పిఠాపురంలో యుటిఎఫ్ జాతాలో పాల్గొన్న ఎంఎల్‌సి గోపిమూర్తి, ఉపాధ్యాయులు



కత్తిపూడిలో యుటిఎఫ్ జాతాలో పాల్గొన్న ఎంఎల్‌సి గోపిమూర్తి, ఉపాధ్యాయులు

పిఠాపురం రణభేరి యాత్రకు యుటిఎఫ్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఉప్పాడ బస్టాండ్ వద్ద ఎంఎల్‌సి గోపి మూర్తి మీడియాతో మాట్లాడారు. విద్య, ఆర్థిక సమస్యల మీద రణభేరి పేరుతో రాష్ట్రంలో ఐదు ప్రాంతాల్లో యాత్ర సాగుతోందని, ఉమ్మడి తూర్పు గోదావరి, ఉమ్మడి గోదావరి జిల్లాలకు సంబంధించిన ఈ యాత్ర తునిలో ప్రారంభమై 19న ఏలూరులో ముగుస్తుందన్నారు. విద్యారహితమైన కార్యక్రమాలు కాక బోధనేతర పనులతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను కావాలనే దూరం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు టి.రవిచక్రవర్తి, వి.అరుణ కుమారి, కె.శ్రీదేవి, బి.సుభాషిణి, పిఠాపురం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పప్పు శ్రీనివాస్, దండం ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

గొల్లప్రోలు రణభేరి యాత్ర చేబ్రోలు నుంచి గొల్లప్రోలు పట్టణం మీదుగా సాగింది. పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఎంఎల్‌సి గోపి మూర్తికి ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ఆయనకు పాఠశాల హెచ్‌ఎం సిహెచ్.సూర్య ప్రకాశ్ రెడ్డి వినతిపత్రం అందించారు. విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్న ఆటస్థలం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చేతులూరి సూరిబాబు, ఎంవి.సత్యనారాయణ, జి.ఈశ్వరరావు, సిహెచ్.సూర్యప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.



తునిలో యుటిఎఫ్ రణభేరి జాతాను ప్రారంభిస్తున్న సీనియర్ నాయకులు సత్యనారాయణమూర్తి

పెద్దాపురం రణభేరి జాతా సోమవారం సాయంత్రం పెద్దాపురం చేరుకుంది. ఈ సందర్భంగా ఎంఎల్‌సి గోపిమూర్తి మాట్లాడారు. 12వ పిఆర్‌సి కమిషనర్ రాజీనామా చేసి 15 నెలలు గడిచినా మరొకరిని నియమించలేదన్నారు. ఈ కాలంలో ఒక్క డిఎ కూడా ఇవ్వలేదన్నారు. పేరుకుపోయిన బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలీదన్నారు. గత పాలకుల కంటే ఈ ప్రభుత్వం ఉపాధ్యాయులపై అదనపు భారం మోపుతోందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సుభాషిణి, మాజీ కార్యదర్శి జి.ప్రభాకర్ వర్మ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు, నగేష్, రాష్ట్ర కార్యదర్శి చక్రవర్తి, మండల కార్యదర్శి శివశంకర్, పట్టణ కార్యదర్శి ఎస్.సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట స్థానిక మెహర్ కాంప్లెక్స్‌లో ఎంఎల్‌సి గోపిమూర్తి పతాకావిష్కరణ చేసి మాట్లాడారు. పట్టణ శాఖ గౌరవాధ్యక్షులు కెవివి.సత్యనారాయణ, అధ్యక్షులు గణేష్, కార్యదర్శులు ఎం.నాగేశ్వరరావు, వీరన్న, త్రిమూర్తులు, నాగకృష్ణ స్వాగతం పలికారు.

జగ్గంపేట సీనియర్ నాయకులు రూపస్ రావు, జిల్లా కార్యదర్శులు కె.పెద్దిరాజు, టి.సీతారామయ్య, ఎ.సీతారామరాజు, డి.కనక దుర్గా దేవి, కె.సువర్ణ రాజు, పి.రాజబాబు, సిహెచ్.వి.రమణ, ఎస్.శ్రీరాములు, బి.ధర్మరాజు, మండల శాఖ అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బాలాజీ, కోశాధికారి కె.సూర్యనారాయణ, జిల్లా ఎడిట్ కమిటీ మెంబర్ పి.నాగేశ్వరరావు జాతాలకు స్వాగతం పలికారు.

రౌతులపూడి యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కొరుప్రోలు హరిబాబు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు జాతాకు భారీగా తరలి వెళ్లారు. నాగరాజు, పైల రమేష్, వై.ఎల్లయ్య, ఈగల దేవరాజు తదితరులు ఉన్నారు.

ఏలేశ్వరం రణభేరి ప్రచారం జాతా ఏలేశ్వరంలో రాత్రి ముగిసింది. మండల నాయకులు జె.సోమరాజు, కె.రవి, ఎస్.రాజశేఖర్, బి.రాంబాబు, జె.అప్పారావు, ఎంవివి.గిరీశ్వరరావు, టి.శ్రీనివాసరావు, పి.గణపతి రావు దొర, బి.వెంకన్న బాబు, సిహెచ్.గణపతి రెడ్డి, టి.మురళి, పి.సుబ్బారావు, ఒ.రాజు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా ఉండాలి

ప్రజాశక్తి-కాకినాడ



ఆందోళన చేస్తున్న రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు

ఎన్నికల వ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరించాలని, భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కులు కాపాడాలని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ అయితాబత్తుల రామేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది జవహర్ అలీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. వారు మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ వ్యవహారశైలి అనుమానాస్పదంగా ఉందన్నారు. ప్రతిపక్షాల పట్ల ఒకవిధంగా, అధికార పార్టీ పట్ల మరొక విధంగా వ్యవహరించడం ఎన్నికల కమిషన్ స్వతంత్రను దెబ్బ తీస్తుందన్నారు. రాహుల్ గాంధీ లేవనెత్తిన ప్రశ్నలకు ఎన్నికల కమిషన్ సమాధానం గౌరవప్రదంగా లేదన్నారు. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. రాజ్యాంగ స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థలు స్వతంత్రంగా వ్యవహరించకపోతే రాజ్యాంగానికే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. భారత పౌరులంతా రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమం లో కలిసి రావాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి యునైటెడ్ ఫోరం నాయకులు టి.నూకరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు దవ్వా శేషబాబ్జి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాశి బాలయ్య, భయ్యా కుమార్, కె.మౌర్య, జి.సత్యానందం, రాంబాబు, ప్రశాంత్, మధు, లక్ష్మీపతి, కె.సత్తిరాజు, కె.నాగజ్యోతి, టి.రాణి, సిహెచ్. విజయ్ కుమార్, టి.రాజా, జె.శేషు, ఆర్.రమేష్, వై.శ్రీనివాస్, యు.సత్యనారాయణ, కొంకి రవి, నాగాబత్తుల సూర్యనారాయణ, పాలిక రాజేంద్ర ప్రసాద్, నందివాడ సుబ్బారావు, కర్రి నాగేశ్వరరావు, మోహన మురళి, మేడిశెట్టి వెంకటరమణ, పలివెల వీరబాబు పాల్గొన్నారు.

పిజిఆర్‌ఎస్‌కు 434 అర్జీలు

ప్రజాశక్తి-కాకినాడ

ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పిజిఆర్‌ఎస్ కార్యక్రమంలో సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో 434 అర్జీలు అందాయి. జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జెడ్‌పి సిఇఒ లక్ష్మణరావు, బిసి కార్పొరేషన్ ఇడి ఎ.శ్రీనివాసు, డిపిఒ వి.రవికుమార్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు జి.రత్నమణి, ఎన్.శ్రీధర్ హాజరై ప్రలజ నుంచి దరఖాస్తులను, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. పిజిఆర్‌ఎస్‌కు హాజరు కాలేకపోయిన వారు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చున్నారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.




ధర్నా చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

ఉపాధి బకాయి వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-కాజులూరు

ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. ఎంపిడిఒ జె.రాంబాబుకు వినతిపత్రం అందించారు. ఈ ధర్నాలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టేకుమూడి ఈశ్వరరావు, కెఎస్.శ్రీనివాస్ మాట్లాడారు. ఉపాధి హామీ పనులు చేసి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వం వేతనాలు వేయలేదంటే శ్రమజీవులు పట్ల ఈ కేంద్ర ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉందో అర్థం అవుతోందన్నారు. చట్ట ప్రకారం 15 రోజుల్లో వేతనాలు ఇవ్వాలని, సదుపాయాలు కల్పించాలని, చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.చల్లారావు, కె.లక్ష్మణరావు, దంగేటి శ్రీను, సవిలి నాగేశ్వరరావు, చందాల శ్రీను, భూచక్రం సత్యవతి, వెంకటలక్ష్మి, నాగమణి సూర్య కుమారి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



బ్లూ ఓషియన్ పరిశ్రమను తెరవాలి

ప్రజాశక్తి-కాకినాడ

బ్లూ ఓషియన్ బయోటెక్ పరిశ్రమ మూసివేతను అడ్డుకుని కార్మికుల ఉపాధి కాపాడాలని సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు వినపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్ మాట్లాడుతూ పెద్దాపురం మండలం, జి.రాగంపేటలోని బ్లూ ఓషియన్ బియోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ స్టాచ్ పరిశ్రమ నాలుగు రోజులుగా మూతబడి 78 మంది కార్మికులను విధుల నుంచి తొలగించారన్నారు. ఈ పరిశ్రమ నమ్ముకుని 12 ఏళ్ల నుండి పని చేస్తున్న కార్మికులను ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా అర్ధాంతరంగా తొలగించడంతో కుటుంబాలతో సహా రోడ్డును పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు పిఎఫ్, ఇఎస్‌ఐ, గుర్తింపు కార్డులు, పే స్లిప్స్, బ్యాంకు ఎకౌంటుకు వేతనాల చెల్లింపు వంటి కనీస కార్మిక చట్టాలను కూడా అనేక సంవత్సరాల నుండి అమలు చేయకపోయినా కార్మిక శాఖ, ఫ్యాక్టరీ అధికారులు నిద్రపోతున్నారని విమర్శించారు. పదేళ్లలో ఒక్కసారి కూడా పరిశ్రమను కార్మిక అధికారులు తనికీ చేయకపోవడంతో యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరించిందన్నారు. పరిశ్రమను తెరిపించి, పని చేసే కార్మికులందరికీ ఉపాధి కల్పించాలని, కార్మిక చట్టాల ప్రకారం చెల్లించాల్సిన వేతనాలు, ఇతర చట్టాలను బకాయిలతో సహా చెల్లించేలా యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జి.లోకేష్, కె.దుర్గాప్రసాద్, ఎ.త్రిమూర్తులు, జె.సత్యన్నారాయణ, ఎం.సత్యన్నారాయణ, పి.గోపాలకృష్ణ, సిహెచ్.నాగరాజు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సిఐటియు, యూనియన్ నాయకులు

రాష్ట్రంలో 28 రైల్వే ప్రాజెక్ట్‌ల మంజూరు

ప్రజాశక్తి - సామర్లకోట

రాష్ట్రంలో ఆగిపోయిన 28 రైల్వే ప్రాజెక్ట్‌లను రైల్వే మంత్రితో మాట్లాడి మంజూరు చేయించామని కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ తెలిపారు. నవర గ్రామంలో సొసైటీ పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పెద్దాపురం ఎంఎలఎ నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు నిలిచిపోయిన అభివృద్ధి పనులన్నీ కూటమి ప్రభుత్వంలో ముందుకు సాగుతున్నాయన్నారు. రైల్వేకు సంభందించిన పనులు 17 శాతంతో నిలిచిపోగా ప్రస్తుతం అవి 85 శాతం వరకూ పూర్తయినట్టు తెలిపారు. డిసిసిబి ద్వారా రైతులకు 50 శాతం సబ్సిడీతో రుణాలను అందించడంతో పాటు ఇతర సబ్సిడీలు, వ్యయసాయ యంత్రాలను సబ్సిడీపై సొసైటీల ద్వారా అందించనున్నట్టు చైర్మన్ తుమ్మల బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్, పాలకుర్తి శ్రీనివాసాచార్యుల చౌదరి, నిమ్మకాయల రంగనాగ్, రాజా సూరిబాబు రాజు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్

ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరిస్తాం

ప్రజాశక్తి-కాజులూరు

ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని ఎంపిపి ఎం.భారతి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిపి మాత భారతి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల సర్పంచులు తాగునీటి ఇబ్బందులను సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామీణ తాగునీటి సరఫరా అసిస్టెంట్ ఇంజినీర్ పద్మరూప మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నాయని, ప్రస్తుతం వర్షాల వల్ల తాగునీటిని ఫిల్టర్ చేసి అనంతరం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అందించే జలజీవన్ మిషన్ పనులు అంతంత మాత్రంగానే జరుగుతున్నాయని తెలిపారు. దీనిపై కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. వ్యవసాయ అధికారి అశోక్ మాట్లాడుతూ గ్రామాలలో ఎరువులు కొరత లేదన్నారు. ప్రస్తుతం డ్రోన్ వినియోగం పెరిగినందువల్ల 26 గ్రామాలకు 26 డ్రోన్లు ఇచ్చేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నప్పటికీ గొల్లపాలెం, నామవానిపాలెంలో మాత్రమే రైతులు డ్రోన్ తీసుకోవడనికి ముందుకు వచ్చారని తెలిపారు. పలు శాఖల పనితీరును ఆయా శాఖల అధికారులు వివరించారు. ఎంపిడిఒ రాంబాబు మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలను ప్రజాప్రతినిధులైన సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రవీంద్రనాథ్ ఠాగూర్, వైస్ ఎంపిపిలు విజయ, పెద్దిరెడ్డి వెంకటరమణ, రామచంద్రపురం మార్కెట్ కమిటీ చైర్మన్ రీశ్వంత్ రాయ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ రాంబాబు

మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి - సామర్లకోట, గొల్లప్రోలు

భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారత దేశానికి ఇంజినీరింగ్ రంగంలో చేసిన సేవలు చిరస్మరణీయమని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం తోటకూర సాయిరామకృష్ణ పేర్కొన్నారు. తొలుత విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిఆర్ఎస్.శివకుమార్, టిఎస్.పద్మావతి, పి.నిర్మల పాల్గొన్నారు.

గొల్లప్రోలు చేబ్రోలులో ఆదర్శ్ ఇంజినీరింగ్ కళాశాలలో విశ్వేశ్వరయ్య జయంతి ఘనంగా నిర్వహించారు. కళాశాల నందలి సెమినార్ హాల్లో విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కళాశాల డైరెక్టర్ బుర్రా అఖిలేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్లొమా ప్రిన్సిపల్ డాక్టర్ వైవిఎన్.రాజశేఖర్, టిపిఒ ప్రేమ్‌బాస్కో, సివిల్ విభాగాధిపతి పి.నాగజ్యోతి పాల్గొన్నారు.



పురస్కారం అందుకుంటున్న మూర్తి పద్మజ దంపతులు

మూర్తి, పద్మజ దంపతులకు పురస్కారాలు

ప్రజాశక్తి- సామర్లకోట

ఉపాధ్యాయులు యాళ్ల పద్మజ, నల్లం అచ్యుతరామచంద్ర మూర్తి దంపతులు ప్రతిష్టాత్మకమైన మదర్ సర్వీసెస్ సొసైటీ జాతీయ పురస్కారాలు అందుకున్నారు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన మదర్ సర్వీస్ సొసైటీ సేవా సంస్థ మూడో వార్షికోత్సవంలో ఎపి, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిషా, ఢిల్లీ రాష్ట్రాలకు చెందిన సామాజిక సేవలో విశేష కృషి చేసిన వారికి ఈ జాతీయ అవార్డులు అందజేశారు. ప్రముఖ సినీ నటుడు పథ్వీరాజ్ , నటి రజిత షాండే ద్వారా పద్మజకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు, అచ్యుత రామచంద్ర మూర్తికు ఎన్‌టిఆర్ జాతీయ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డులు తమపై మరింత బాధ్యతను పెంచాలని వారు పేర్కొన్నారు. అవార్డు గ్రహీతలను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు శ్రీనివాస్ ఎంపిక

ప్రజాశక్తి-రౌతులపూడి

జావెలిన్, షాట్‌పుట్ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన రౌతులపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పైల శ్రీనివాస్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 25, 26న ఏలూరులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల హెచ్‌ఎం కోళ్ల రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీనివాసును తల్లిదండ్రులు ఎర్రపాత్రుడు, మహాలక్ష్మి, గ్రామస్తులు అభినందించారు.

కుమార్తెకు పింఛను ఇప్పించాలని వినతి

ప్రజాశక్తి-కాకినాడ



పింఛను ఇప్పించాలని కోరుతున్న తల్లిదండ్రులు

ఆరున్నరేళ్లయినా ఆరు నెలల పాప మాదిరిగా శరీరం పెరుగుదల లేకపోవడంతో తమ కుమార్తె లక్ష్మీపూర్ణకు వికలాంగుల పింఛను అందించి ఆదుకోవాలని తల్లిదండ్రులు మల్లెల దుర్గాదేవి, అప్పారావులు వేడుకున్నారు. సోమవారం చిన్నారి లక్ష్మీపూర్ణతో కలిసి కలెక్టర్ కార్యాలయంలోని పిజిఆర్‌ఎస్‌లో వినతిపత్రం ఇచ్చారు. రంగంపేట మండలం దొడ్డిగుంటకు చెందిన వారు కాకినాడ ప్రాంతంలో వాచ్‌మెన్ పనులు చేసుకునేందుకు వలస వచ్చామన్నారు.

పలు చోట్ల అన్నదానాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలోని ప్రసన్నాంజనేయ నగర్, మెయిన్ రోడ్డు సిద్ధి వినాయక ఆలయం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు పాల్గొన్నారు. అనంతరం పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, చక్రరావు, ఆనంద్ కుమార్, కొవ్వూరు కామేశ్వరరావు, సత్యనారాయణ సింగ్, చీపురుపల్లి రాంబాబు, మానేపల్లి రామకష్ణ, కర్రి రామకృష్ణ, యాళ్ల శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్, ఆర్.శ్యామ్ దయాకర్, మహంకాళి సత్యనారాయణ, బిక్కిన సుబ్బారావు, గంగరాజు, నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షుడు పొలమరశెట్టి సత్తిబాబు, ఒబిలిశెట్టి గణేష్ పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో మహాలక్ష్మికి గోల్డ్ మెడల్

ప్రజాశక్తి-పిఠాపురం

ఇంటర్ కాలేజీ యూత్ బాక్సింగ్ పోటీల్లో స్థానిక ఆర్ఆర్‌బి హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని పి.మహాలక్ష్మి గోల్డ్ మెడల్ సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ వి.కేశవరావు తెలిపారు. విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్, సినియర్ అధ్యాపకులు డాక్టర్ శారద, ఎం.అరుణ, చిన్నబ్బాయి, ఎస్‌కె.హుస్సేన్ మోద్దీన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కాశీ విశ్వనాథం అభినందించారు.

పాడా పిజిఆర్‌ఎస్‌కు 43 అర్జీలు

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక పాడా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాడా పీడీ పి.వేణుగోపాలరావు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 43 అర్జీలు అందాయని తెలిపారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్జీదార్లు అర్జీల నమోదు వాటి స్థితికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలంటే 1100కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

సుబ్రహ్మణ్యంకు పితాని పరామర్శ

ప్రజాశక్తి -తాళ్లరేవు

వైసిపి మండల నాయకుడు కొమ్మూజు సుబ్రహ్మణ్యంను వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాలకృష్ణ సోమవారం పరామర్శించారు. సుబ్రహ్మణ్యం తల్లి కొమ్మోజు అమ్మాజీ ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులకు పితాని తన సానుభూతి తెలిపారు. ఆయన వెంట పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నేరాలు ఘోరాలు

అనధికార బాణసంచా సీజ్

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడ గ్రామ శివారు హైవే రోడ్డు దగ్గరలో కొవ్వూరి సుధాకరరెడ్డి రేకుల షెడ్డులో అనుమతి లేని బాణాసంచాను పోలీసులు సీజ్ చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఎస్ఐ జి.నరేష్ మీడియాకు వివరించారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముందస్తు సమాచారం మేరకు జొన్నాడలో దీపావళి బాణాసంచా నిల్వ చేసినట్లు తెలిసిందన్నారు. నిల్వ చేసిన ప్రాంతాన్ని గుర్తించి బాణాసంచాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బాణాసంచా విలువ రూ.2,07,165 ఉంటుందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సూర్యచంద్రం, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

చోరీ కేసులో జైలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

పలు చోరీ కేసులో ముద్దాయికి ఆలమూరు జెఎఫ్సిఎం కోర్టు న్యాయమూర్తి ప్రవీణ్‌కుమార్ జైలు శిక్ష విధించారు. ఎస్ఐ హరీష్‌కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం... 2024 జూలై 23న మండలంలోని టేకి గ్రామంలో జరిగిన చోరీ ఘటనపై అప్పటి ఎస్ఐ పరదేశి కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో కె.గంగవరం మండలం తామరపల్లి గ్రామానికి చెందిన నిందితుడు రేవు శ్రీనివాస్‌కు ఒక్కొక్క కేసులో మూడేళ్ల జైలు శిక్ష రూ.10 వేలు జరిమానాతో పాటు జరిమానా కట్టకపోతే అదనంగా 3 నెలల వరకు జైలు శిక్ష విధించినట్లు తీర్పు చెప్పారన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ విల్ల శ్రీరాములు ఫిర్యాదుదారుల తరపున వాదించినట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలీని వాహనం ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

మురారిలో గుర్తు తెలీని వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. హైవే రోడ్డులో అంబేద్కర్ సెంటర్ వద్ద 65 ఏళ్ల మహిళ నడుచుకుని వెళుచుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఆమెను గాయపడిన ఆమెను పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సోమవారం ఉదయం ఆమె మృతి చెందినట్టు తెలిపారు.




నిరసన తెలుపుతున్న విద్యుత్ ఉద్యోగులు

విద్యుత్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఎర్రవరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సోమవారం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. జెఏసి జగ్గంపేట అధ్యక్షుడు పి.శ్రీనివాసరాజు మాట్లాడారు. విద్యుత్ శాఖ ప్రైవేటీకరణకు తాము వ్యతిరేకం అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని. విద్యుత్ శాఖలో అన్ని విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించాలని దశలవారీ ఉద్యమం నిర్వహిస్తామన్నారు. ఉద్యమంలో భాగంగా ఈ నెల 17, 18 తేదీల్లో కాకినాడ విద్యుత్ సర్కిల్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కె.అప్పారావు, బాబ్జి, క్యాలంగి సతీష్, శ్రీనివాస్ ఉన్నారు.



ఎంపిడిఒ శ్రీలలితను సన్మానిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

ఎంపిడిఒ శ్రీలలితకు ఘన సన్మానం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎంపిడిఒ శ్రీలలిత విశాఖ జిల్లా డ్వామా విజిలెన్స్ అధికారిగా ఉద్యోగోన్నతిపై బదిలీ అయిన సందర్భంగా సోమవారం ఆమెను ఘనంగా సన్మానించారు. ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెంకే సత్యవతి, డిప్యూటీ ఎంపిడిఒ జివి.శేఖర్ రెడ్డి, కార్యాలయ ఎఒ ఎం.సత్యనారాయణమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె మంగా లక్ష్మి, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లపై శిక్షణ ఇస్తున్న సిబ్బంది

ధాన్యం కొనుగోలుపై శిక్షణ

ప్రజాశక్తి - సామర్లకోట

ధాన్యం కొనుగోలు విషయంలో చేపట్టాల్సిన జాగ్రత్తలపై సోమవారం సామర్లకోట మండల కార్యాలయంలో మండల పరిధిలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది, విఎఎలు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి వంగపండు మురళీధర్ అధ్యక్షత వహించారు. సివిల్ సప్లయ్ ప్రతినిధి దుర్గాప్రసాద్ మాట్లాడారు. ధాన్యం కొనుగోలుకు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయాలన్నారు. వెహికల్ రిజిస్ట్రేషన్, కూపన్ జనరేషన్, జిఎల్టి, ట్రక్ షీట్ జనరేషన్, విఎ హెల్పర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో మండల వ్యవసాయ అధికారి మురళీధర్, ఎఇఒలు శాంతి కమల, రూప, టెక్నికల్ అసిస్టెంట్లు దుర్గాప్రసాద్, శ్రావణి పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులతో ఎంఎల్ఎ పంతం నానాజీ

ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైనది

ప్రజాశక్తి -కరప

సమాజంలోని ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైనదని ఎంఎల్ఎ పంతం నానాజీ పేర్కొన్నారు. సోమవారం గురుపోజోత్సవాన్ని పురస్కరించుకొని ఎంఇఒలు కెసి.కృష్ణవేణి, పి.సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలకు బలోపేతానికి మండలంలో ఉపాధ్యాయులు 750 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం విశేషమైన విషయం అన్నారు. మండలంలో 37 మోడల్ స్కూళ్లు మూడు హైస్కూల్ సాధించామన్నారు. ఉపాధ్యాయుల కృషిని రాష్ట్ర విద్య శాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు కె.దేవి సునంద కుమారి, వీరభద్రావతి, వి.లక్ష్మీనారాయణ, దీవెన కుమారి, ఎన్ఎస్ఎస్ విశ్వేశ్వరరావు, ఎ.ప్రసాద్, ఎస్.తనూజ, కె,వెంకటరమణ, ఎఎల్ సత్యవతిని ఘనంగా సత్కరించారు. భోగిరెడ్డి కొండబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్రగడ రమేష్, భోగిరెడ్డి గంగాధర్, సొసైటీ అధ్యక్షుడు వెలుగుబంట్ల సూరిబాబు, దూడల నారాయుడు, సైనవరపు భవానీ శంకర్, అనుకూల రాంబాబు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు ఈపోస్ యంత్రాల అందజేత

ప్రజాశక్తి - పెద్దాపురం

రేషన్ సరుకుల పంపిణీకి ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సెల్ యంత్రాల వినియోగం ద్వారా రేషన్ సరుకుల పంపిణీ వ్యవస్థ సమర్థవంతంగా, సులభతరంగా మారుతుందని ఆర్‌డిఒ శ్రీరమణి అన్నారు. సోమవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఈ యంత్రాల వినియోగంపై రేషన్ డీలర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ప్రసంగించారు. ఆధునిక సాంకేతికతతో నిండి ఉన్న ఈ కొత్త యంత్రాలు రేషన్ లబ్ధిదారులకు, రేషన్ డీలర్లకు ఎంతో ఉపయోగంగా ఉంటాయన్నారు. అనంతరం ఈ యంత్రాలను రేషన్ డీలర్లకు ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



యంత్రాలు పంపిణీ చేస్తున్న ఆర్‌డిఒ శ్రీరమణి

బాలల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి - సామర్లకోట

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఆధ్వర్యంలో సోమవారం మాధవపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్లో బాలల హక్కులు, పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎం అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ బి. శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. బాలలపై వేధింపులు, బాల్యవివాహాలు, బాల కార్మిక సమస్యల నివారణపై సూచనలు ఇచ్చారు. విద్యార్థులు సురక్షిత, అసురక్షిత స్పర్శలపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి, మహిళా సంరక్షణ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ బి.కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ మహిళా సదస్సుకు ఎంఎల్ఎ సత్యప్రభ

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తొలి జాతీయ మహిళా సాధికారిత సదస్సులో ఎపి స్త్రీ శిశువికలాంగుల సంక్షేమ కమిటీ సభ్యురాలి హోదాలో ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు. గవర్నర్, లోక్ సభ స్పీకర్, ముఖ్యమంత్రి చంద్రబాబును మహిళా సాధికారత సదస్సులో ఆమె కలిశారు. ఆమె మాట్లాడుతూ మహిళలు సర్వతో ముఖాభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివద్ధి చెందుతుందన్నారు.



తాగునీటి కోసం ఆందోళన చేస్తున్న మహిళలు

పరిశుభ్రమైన తాగునీరు అందించాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

పరిశుభ్రమైన తాగునీరు అందించాలని ఐద్వా ఆధ్వర్యాన తూరంగి పంచాయతీ డ్రైవర్స్ కాలనీలో మహిళలు సోమవారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఐద్వా జిల్లా అధ్యక్షులు జి.భూలక్ష్మి మాట్లాడుతూ రెండు రోజులకు ఒకసారి కుటుంబానికి రెండు బిందెలు మాత్రమే నీరు ఇస్తున్నారని తెలిపారు. మురికి నీరు తాగితే డయేరియా వంటి వాటి బారిన పడతామన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో పట్టువర్త పద్మావతి, వీరమని, లలిత, భవాని, దుర్గ భవాని, ఉమామహేశ్వరి, తటవర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కడియం

నాబార్డు నిధులు రూ.2.60 కోట్లతో నిర్మించే కడియం-జేగురుపాడు కాలువ గట్టు బిటి రోడ్డు నిర్మాణ పనులకు రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చియ్యచౌదరి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో మండలంలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కడియం మండలాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. సమగ్రంగా సర్వే జరిపి ఆక్రమణలకు గురైన పంట బోదేలను, మురుగునీటి కాలువలను పునరుద్ధరిస్తామని తెలిపారు. తద్వారా రోడ్ల మన్నిక పెరగడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, ఎపిఐసిసి డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, ఎంపిడిఒ కె.రమేష్ సర్పంచులు అన్నందేవుల చంటి, చెక్కపల్లి మురళి, కడియం ఉప సర్పంచ్ వెలుగుబంటి నాని పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం సచివాలయం 3లో ఠాన సెంటర్ వద్ద నున్న ప్రాథమిక పాఠశాలలో ఫైలేరియా నిర్మూలనలో భాగంగా విద్యార్థులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. జి.కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ నిఖిత ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించారు. 10 మందికి ఫైలేరియా టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. నిఖిత మాట్లాడుతూ ఫైలేరియా వ్యాప్తిని తెలుసుకునేందుకు రాజా ప్రైవేట్ స్కూల్లోనూ వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దివ్యనాగశ్రీ, వైద్య సిబ్బంది అరుణ, రమ్య, మోనిక, అనూష, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

రాజుకు జాతీయ సేవారత్న అవార్డు

ప్రజాశక్తి -కరప

గురజనాపల్లి గ్రామానికి చెందిన మానవత్వం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు జొన్నలగడ్డ రాజు జాతీయ సేవారత్న అవార్డును అందుకున్నారు. వివిధ సామాజిక సేవా కార్యక్రమాలకు ఆ సంస్థ అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఆయనకు ఈ అవార్డు ప్రదానోత్సవం విజయవాడ గాంధీనగర్‌లోని అక్కినేని నాగేశ్వరరావు ఆడిటోరియంలో మదర్ సర్వీస్ సొసైటీ మూడవ వార్షికోత్సవం సందర్భంగా పురస్కారం అందజేశారు.
ఫోటో

విద్యారంగ సమస్యలపై రణభేరి

ప్రజాశక్తి-నల్లజర్ల.

విద్యారంఘం సమస్యలపై యుటిఎఫ్ తలపెట్టిన రణభేరి జాతాను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ మేరకు ముద్రించిన రణభేరి పోస్టర్‌ను నల్లజర్ల ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. 17న జిల్లాలో గోకవరంలో ప్రవేశించే ప్రచార జాతాకు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని జిల్లా కార్యదర్శి సిహెచ్ఎస్ఎస్.మనోహర్ కుమార్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి. బి కిషోర్, మండల కార్యదర్శి టి.నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

దళిత రణభేరికి తరలిరావాలి

ప్రజాశక్తి - పెరవలి

కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈ నెల 24న విజయవాడ ధర్నా చౌక్‌లో చేపట్టే దళిత రణభేరి ధర్నాకు తరలి రావాలని కోరుతూ బిఎస్‌పి నాయకులు పిలుపునిచాచరు. పెరవలి బిఎస్‌పి కార్యాలయం వద్ద సోమవారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసిపి దళితులపై దాడులు జరిగినప్పుడు పరామర్శలు చేసిన కూటమి నాయకులు ఇప్పుడు దళిత పేటల వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవన్నారు. దళితులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తు న్నారన్నారు. దళితులు కూటమి పాలనలో దినదిన గండంగా బతకాల్సి వస్తుందన్నారు. దాడులు చేస్తుంటే బిఎస్‌పి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మాపు చిత్రసేను, ఏలూరి అశోక్‌కుమార్, సిర్రా రాజు, నల్లి రమేష్, చల్లాబత్తుల సత్యనారాయణ, బయ్యే మునీంద్ర, బద్దా జాన్, కప్పల ఇజ్రాయెల్, గొల్ల ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

రసాబాసగా తాళ్లపూడి మండల సమావేశం

ప్రజాశక్తి - తాళ్లపూడి

సోమవారం జరిగిన తాళ్లపూడి మండల సమావేశం రసాబసాగా మారింది. 15వ ఆర్థిక సంఘం నిధులు సర్పంచులు, ఎంపిటిసిలు ఖర్చు చేయడానికి వీలు లేదనే విషయంపై సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావుకు వినతి పత్రం ఇచ్చారు. దీనిపై ఎంఎల్ఎ వివరణ ఇచ్చే సమయంలో సమావేశానికి వచ్చిన కొందరు టిడిపి నాయకులు సభ్యులను అడ్డుకున్నారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. మరింత ఆగ్రహానికి గురైన ప్రజాప్రతినిధులు సమావేశం నుంచి వాకౌట్ చేశారు. ఎంపిడిఒ నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా వినకపోవడంతో చేసేది లేక ఎంఎల్ఎ కూడా వెనుదిరిగారు. అనంతరం ఎంపిపి, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ అధికారులకు, శాసనసభ్యులకు ప్రజా సమస్యలు చెప్పుకునే హక్కు తమకు ఉందన్నారు. సభకు సంబంధం లేని టిడిపి నాయకులు సర్వసభ్య సమావేశానికి హాజరై తమపై దురుసుగా ప్రవర్తించడాన్ని ఖండిస్తున్నామన్నారు.

120 మందికి నేత్ర వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం బౌద్ధ ధమ్మ పీఠం ఆధ్వర్యంలో మైత్రేయ బుద్ధ విహార్ ఆవరణలో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 120 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారని పీఠాధిపతి భంతే అనాలయో తెలిపారు. వేమగిరి, పరమహంస యోగానంద నేత్ర వైద్యశాల సహకారంతో ప్రతి నెల మూడో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 20 మందికి శస్త్ర చికిత్సలు అవసరం అయ్యాయని, అవసరమైన వారందరికీ మందులు పంపిణీ చేశామన్నారు.



పేదలకు అన్నదానం చేస్తున్న టిడిపి నేతలు

అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. ఈ క్యాంటీన్‌కు గండేపల్లి క్లస్టర్ ఇంచార్జ్, మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ సాయం అందించారు. కొత్త కొండబాబు, ఎస్‌విఎస్.అప్పలరాజు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, వేములకొండ జోగారావు, మండపాక అప్పన్న దొర, రాయి సాయి, హరగోపాల్, సొసైటీ డైరెక్టర్ నండ్ల చిరంజీవి, మారిశెట్టి రాధ పాల్గొన్నారు.

ఆదిత్యలో పోలీ వేద - 2కె25

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల నిర్వహించే 'వేద - 2కె25' జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ సోమవారం విశ్వేశ్వరయ్య జన్మదినం సందర్భంగా ప్రారంభించినట్టు కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌టివిఎస్.కుమార్ తెలిపారు. ప్రిన్సిపల్ కుమార్ అధ్యక్షత వహించగా టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆర్‌జెడి జివి.రామచంద్రరావు, ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, వి.శ్రీకాంత్ రెడ్డి, ఎస్.నవీన్, డీన్ ఎవి.మాధవరావు, పొన్నాడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం కింద ఈ నెల 15వ తేదీ నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. కొత్తపల్లి మండల పశు సంవర్ధకశాఖ డాక్టర్లు హిమజ, ప్రత్యూష, శ్రీమన్నారాయణ మూర్తి తెలిపారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు మండలంలోని మూడు బృందాలను ఏర్పాటుచేసి నాగులపల్లి, కొమరగిరి, కొత్తపల్లి పరిధిలోని 10,350 పశువులకు వ్యాధి టీకాలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

యానాం వార్తలు



కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న నిరుద్యోగ యువకులు

కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరుద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - యానాం

విద్యుత్ శాఖలో ఈ నెల 13న 177 పోస్టులకు విడుదల చేసిన గ్రూప్ సి హెల్పర్ నోటిఫికేషన్ యానాం నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం చేస్తోందని నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్ఎఒ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. నోటిఫికేషన్‌లో అనేక ఆంక్షలతోపాటు, భాషాపరమైన నోటిఫికేషన్ విడుదల చేయడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధాని దినేష్ మాట్లాడుతూ జిల్లాల వారీగా కాకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ మాదిరిగానే ఈ నోటిఫికేషన్ కూడా రిలీజ్ చెయ్యాలన్నారు. అనంతరం ఆర్ఎఒ అంకిత్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కాటంశెట్టి రామ్మూర్తి, చెక్కల అరుణ్ కుమార్, కోన చిన సత్తియ్య,కోన సూరిబాబు, నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

బ్యూటీ పార్లర్ శిక్షణ

ప్రజాశక్తి - యానాం

స్థానిక భీమ్ నగర్ కోనా గార్డెన్లో గ్లోబల్ కొలాబరేషన్ ఇనిషియేటివ్స్ సేవా సంస్థ ద్వారా ఉమెన్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా బ్యూటీ పార్లర్ శిక్షణ ఇచ్చినట్లు సంస్థ అధినేత కరగాని ప్రవీణ్ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం సూర్య ప్రకాష్, ప్రముఖ పాత్రికేయులు లంక బంగారం, వ్యాపారవేత్త రాయవరపు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అనంతరం శిక్షణ పొందిన 20 మంది మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి గ్రామంలో సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి పెంకే సత్యవతి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోపాటు గ్రామీణ ప్రజలకు సంక్షేమ పథకాల అమలుకు విశేష కృషి చేస్తోందన్నారు. ఎంపిపి పెంకే సత్యవతి మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగా లక్ష్మి, డిప్యూటీ డిఇఒ ప్రభాకరశర్మ, ఎపిఒ సుధీర్, ఎపిఒ సూర్యనారాయణ, మత్స్యశాఖ నారాయణరావు, పశు వైద్యాధికారి డాక్టర్ గోలి వీర్రాజు చౌదరి, అసిస్టెంట్ ఇంజినీర్ రత్నం, డిప్యూటీ ఎంపిడిఒ జివి.శేఖర్ రెడ్డి, ఎంపిడిఒ కార్యాలయ ఎఒ ఎం.సత్యనారాయణమూర్తి, మర్లావ సర్పంచ్ తోట రామకృష్ణ, తిరుపతి సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

రాజుకుంటున్న ఫ్లెక్సీల వివాదం

ప్రజాశక్తి - నిడదవోలు

కూటమి పార్టీల మధ్య రోజురోజుకూ అంతరం పెరుగుతోంది. సోమవారం నిడదవోలు పట్టణంలో చోటు చేసుకున్న ఫ్లెక్సీల వివాదంతో ఇది మరోమారు రుజువైంది. నిడదవోలు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు ఫ్లెక్సీలను తొలగించి, ఆస్థానంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంతో టిడిపి పట్టణ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు ఆగ్రహించారు. పీకేసిన శేషారావు ఫ్లెక్సీలను చేతబట్టి, బ్రిడ్జిపై నిరసన తెలిపారు. మున్సిపల్ అధికారుల పక్షపాత ధోరణిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ అత్యుత్సాహంతో మంత్రి పుట్టినరోజును పురస్కరించుకుని ఫ్లెక్సీలు స్వయంగా ఏర్పాటు చేయించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. శేషారావు ఫ్లెక్సీలను యధావిధిగా ఉంచి, మంత్రి ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకోవాలని చెప్పినా వినలేదన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్‌లో సోమవారం 'స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్' పోస్టర్లను డిఆర్ఒ టి.సీతారామ మూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వైద్య సేవలు అందిస్తారన్నారు. మహిళలకు అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, రక్తపోటు, మధుమేహం, నోటి కేన్సర్, రొమ్ము కేన్సర్, గర్భాశయ కేన్సర్ పరీక్షలు, క్షయ స్క్రీనింగ్, పోషణ అభియాన్, తల్లి- బిడ్డ సేవలు, కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలు, వయో వృద్ధుల ఆరోగ్య సేవలు, మానసిక వైద్య సేవలు, అలాగే ఆయుష్ వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.
డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కార్యక్రమం విశాఖలో జరుగుతుందన్నారు. జిల్లాలో ధవళేశ్వరం పిహెచ్‌సిలో సెప్టెంబర్ 17 ఉదయం జరిగే ప్రారంభ కార్యక్రమానికి ఎంపీ పురంధరేశ్వరి, ఇతర ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ ఎల్.అప్పలకొండ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.

గోకవరం : గోకవరం సామజిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఈనెల17 నుంచి అక్టోబర్2 వరకు నిర్వహిస్తామని ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ ఎల్.రామలక్ష్మి తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE SPECIAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS (MOBILE) cum 3RD ADDL. JUNIOR CIVIL JUDGE COURT : ELURU

I.A. 61/2023 in O.S. 356/2021

Between:
NELAPATI ADINARAYANA ...Plaintiff
and
D2 : THIRRI SRI PRIYA,
D/o. Parvathi (Late), Hindu, Age 34 Years, House Wife, R/o. F.B.O.Wild Range Forest Office, Forest Range Office Back Side, S.P.Office, Madhura Nagar, Kakinada, Kakinada District, A.P. ...Defendant No.2

పై నెంబరు I.A.No. 61/2023 in O.S. 356/2021 శ్రీకోర్టువారి ఉత్తర్వులు ప్రకారం మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందుపై శ్రీ కోర్టువారు మీకు ఈ I.A. నోటీసులు పేపరు ప్రకటన ద్వారా అమలు పరుచుటకు ఆర్డరు వేసియున్నారు. కావున మీరు శ్రీ కోర్టువారి ఎదుట **ది. 22-09-2025 తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు గానీ, మీ తరపున ప్లీడరు గారి ద్వారా గానీ స్వయముగా హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియచేయగలరు. లేని యెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానం చేయగలరు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

ఏలూరు
ది.15-09-2025
CH. శ్రీనివాసరావు
అడ్వకేట్, ఏలూరు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు, కొవ్వూరు

O.S. No. 35/2025

Between:
Kakarala Akka Lakshmi ***...Plaintiff***
AND
Kakarala Udaya Lakshmi ***...Defendant***

To:
Kakarala Udaya Lakshmi, W/o. (late) Kakarala Srinivas, Hindu, aged 55, Resident of D.No. 3-38, Nidadavolu Road, Devarapalli Mandal, Verrnagudem, W.G.Dist.,

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 22-9-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కొవ్వూరు **యిన్నమూరి బాలసుబ్రహ్మణ్యం**
14-9-2025 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, రాజమహేంద్రవరం

ఓ.యస్. నెం. 237/2025

బిట్వీన్:
సత్తి సత్యనారాయణరెడ్డి **-వాది**
మరియు
గీసాల శ్రీను మరియు వగైరాలు **-ప్రతివాదులు**

1వ ప్రతివాది: గీసాల శ్రీను, తండ్రి: అప్పారావు, డో.నెం. 3-31, నందరాడ గ్రామం, రాజానగరం మండలం, తూ॥గో॥జిల్లా.

2వ ప్రతివాది: శ్రీమతి పిల్లి ముని, భర్త: నాగేశ్వరరావు, డో.నెం. 3-61, నందరాడ గ్రామం, రాజానగరం మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు దావాలోని 1, 2 ప్రతివాదులకు కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఎన్నిసార్లు కోర్టు ద్వారాను మరియు రిజిష్టర్డు పోస్టు ద్వారాను పంపిననూ సదరు సమన్లు పుచ్చుకోకుండా కాలయాపన చేస్తున్న కారణంగా శ్రీ కోర్టు వారు పేపరు పబ్లికేషను ద్వారా సమన్లు పంపమని ఉత్తర్వు వేసినందున సదరు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు 1, 2 ప్రతివాదులు **ది. 06-10-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, అడ్వకేట్ వారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.
//కోర్టు వారి అనుమతితో//

పి.వి.వి.యస్.బి.రాజు
రాజమహేంద్రవరం **జి.సత్యనారాయణ**
తేది: 12-9-25 అడ్వకేట్స్, రాజమండ్రి